ప్రియమైన పాఠకులకు విలువైన ప్రచురణలు
రాగతరంగిణి (ఆంధ్రజ్యోతి సీరియల్) పోట్లూరి విజయలక్ష్మి ... 10.00
విద్యాధరి (స్వాతి సీరియల్) జంపాల నాగమణి ... 8.00
సుడిగాలి (ఆంధ్రప్రభ సీరియల్) " ... 12.50
ప్రేమమందిరం ... రాచకొండ శ్రీదేవి ... 8.00
మాణిక్యవీణ ... " " ... 10.00
నందిని ... " " ... 12.50
మోసాల విష్ణుమూర్తి – అట్లూరి హజరా ... 9.00
డీలక్స్ పబ్లికేషన్స్ ఏలూరురోడ్ విజయవాడ-520 002

THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
3, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు-600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)
WAVERING MIND IS SET STEADFAST BY THE MAGIC WAND OF EDUCATION
16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు
అధికపక్షము ఒకే సంవత్సరములో ఆంగ్లములో
సంభాషించుటకును, పరిచయముచేసికొనుటకును
తపాలా ద్వారా
విశ్రాంతి సమయములో
ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతిలో కాని
ఇంగ్లీషు
నేర్చుకోవచ్చును.
చేయుటకై తరగతులు వేయుటకు ఆర్థిక శక్తిగల పూర్తి వివరములకు వెంటనే లేఖ వ్రాయండి.
ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి నేరుగా వచ్చికాని, 25 పైసల తపాలాబిళ్లతో లేఖను వ్రాసికాని పూర్తి వివరములను తెలిసికొనండి. వెంటనే చేరండి.

మానస మర్కటమా! నీ ఆటలు నావద్ద సాగవు. ఇక నీ యిష్టానుసారము ఆడ అనుమతించను. నా శాసనుసకే నీ వాడవలెను.
'ఆగ' మనిన ఆగవలెను. 'కదల' మనిన కదలవలెను. నీచేత పాతమాలయను పూలమాలనిచ్చెదను. తొలుతవలె దానిని నీవు నలుపలేవు. శారదామతల్లి చరణముల కర్పించి, కరములు జోడించి, హృదయ పూర్వకముగా నమస్కరించవలెను.
G. SHANMUGASUNDARAM, Principal

"నువ్వాదేవుడి పాటలెంత సేపయినా పాడతావు గాని, అవతల మీ దేవుడు మంగళారతులు పాడతన్నాడిక రావమ్మా." అంటూ వచ్చింది పార్వతమ్మ తోడికోడలు రత్తమ్మ.

"అయిపోయిందమ్మా వత్తన్నా. నువ్వు కూడా కూచ్చో వలారం తీసుకునెళ్దాం."

తాంబూలం తీసుకుని ఇంటికొచ్చేసరికి నాగయ్య నరసింహావతారమే ఎత్తాడు.

"ఎప్పుడనగ ఎళ్లావు. ఎక్కడికెళ్తే అక్కడ, ఊసులూ, కతలూ, చెప్పుకుంటూ కూకుంటే కడుపు నిండుద్దా. అందరూ అన్నాలు తిని పడుకునే యాలకొచ్చావ్. ఇంక నువ్వొండేదెపుడు, నే తినేదెపుడు? ఛా! ఎదవ బతుకు యాలకింత ముద్ద ఉడకేసి పడేయకపోతే ఎందుకే నువ్వు?"

"ఎంతసేపయ్యా. ఇదిగో ఈ అరటిపళ్ళు రెండూ తిను. నేనేం ఊసులు చెప్పుతున్నా! నోము కత చెప్తే వత్తన్నా."

"ఎంకతో! ఏమో!... పగలంతా కట్టపడొచ్చావు కాత్త నడుమెత్తనా వాల్చకుండా వచ్చేసరికి ఎసరెట్టిన నీళ్ళు నెత్తిన దిమ్మరించుకుని ఎగాడి పోయావు. ఉప్పుడొచ్చావు. నా కళ్ళు కనబడతయ్యా నత్తయ్యా. ఇట్టాగో! కాసిని బియ్యం కడిగి పొయ్యిమీద పడేశా. ఎంత ఊదినా ఆపొయ్యి మండదు. ఆ అన్నం ఉడికిందో... మిడికిందో...దించి పారేశా...దీపం బుడ్డెలిగిస్తే కాసేపెలిగి ఆరిపోయింది. దాంట్లో చమురు లేదు."

"సరె సరె... ఆ... లచ్చిమినో– గంగనో– పిలిత్తే కిరసనాలు పోసి బుడ్డెలిగించరా– అన్నం వార్చరా– రోజూ ఎల్లి చేత్తన్నారా? ఆ వూరునిండా వూరు బేపనాయన్ని పిల్చుకొచ్చి– సంతోష పెట్టే తాగతు లేక– వోట్లో నాలుగక్షరం ముక్కలున్నదాన్ని కనక పిలుత్తారు. ఆళ్ళవనా?– పావనా? దేవుడి పని. కూలీ నాలీ చేసుకున్న దాంట్లోంచి– దాచుకుని– ఆళ్ళు పొద్దుటినుంచీ వచ్చి గంగ ముట్టకుండా నీమంగా

# సంకెళ్ళు



**డి. సుజాత దేవి**

నోము నోచుకుంటుంటే— నేను తలకి నీళ్ళన్నా పోసుకోకుండా ఏల్తే ఏట్లా? ఏదీ - అగ్గి పెట్టెక్కడెట్టా ?''

''పొయ్యికాడే వుంది.''

''అయ్యో— అన్నం ముద్దయింది. నాలుగు పచ్చిమిరపగాయలన్నా కాల్చావుకాదు పచ్చిపులుసన్నా చేసేదాన్ని—''

''కాల్చకపోతే రోగవా? చేసెయ్.''

''మామ్మా... పార్వతమ్మా— తాతోయ్.''

''ఏవఁడాడూ— వత్తన్నానుండసె.'' అనుక్కుంటూ వెళ్ళి తలుపుతీశాడు నాగయ్య.

అముదంలో— నానబెట్టి వుంచిన గుడ్డ వత్తులు రెండు తీసి ప్రమిదలో వేసి వెలిగించి తెచ్చింది పార్వతమ్మ.

నర్సింలు వచ్చాడు. మనవడితో.

''ఏంట్రా నర్సింలు, ఇయ్యాలపొద్దొచ్చా వేంట్రా ?''

''పిల్లకు సూడిదలు తీసికెళ్ళాల్రా. ఎప్పుడు మంచిదో! అడిగిరమ్మని ఆడోళ్ళ గోల. వదినేది ?'' అన్నాడు.

''వత్తందిలే... పొద్దున రాకూడదా. అర్ధరాతిరి కాడ రాపోతే ?''

''పొద్దున్నెక్కడరా—సిన్న సుబ్బయ్యగారి పల్లపు సేను కోత. తెల్లారగట్ల లేచి పోవాల. ఇక ఆడోళ్ళ అడావిడేనాయె. బొక్కు సూసి సెప్పాలె మాపటేలే వదినక్కాడురమ్మన్నావ్.''

''ఏంటి గౌరిని తీసుకొస్తార్రా ?'' చెయ్యి తుడుచుకుంటూ వచ్చింది పార్వతమ్మ

''మరే వదినా... ఇంక పదిరోజుల్లో— సూడిదలిచ్చి తీసుక రావాలంట. ఈ కోత లైనాకైనా బాగుండిపోను. పని పాట లొదులుకుని ఎవరొత్తార్రో! ఏంటో! ఏటు చూసినా రెండ్రోజులు కూలి దండగ''

''బలేవోడివే. రేపు కాలీరోజుల్లో పనులు మానుకుని మనవడ్ని ఎత్తుకుని తిరుగుతావ్.'' అంటూ నవ్వుతూ వెళ్ళి పెట్టెలోంచి — పంచాంగం తీసుకొచ్చింది.

''ఎల్లుండి బాగుందయ్యా. పొద్దున్నే బయల్దేరితే మంచిది. వర్జ్యం లేదు. మర్నాడు తీసుకు రావచ్చు.''

''అబ్బో! ఎల్లుండెట్టా వదినా. సేతులూపుకుంటూ ఎల్లి రావటం గాదయ్యే. ఏవన్నా జాసుకోవాల. పైగా ఎల్లుండి రంగయ్య చేనుకోత. ఆళ్ళకొత్తానని సెప్పగా ఇంటిల్లిపాదీ మొన్న నా చేనుకోతకొచ్చారు. నా పని జరిగాక ఎగ్గొడితే బాగోదు. ఇంకో రోజ్జూడు.''

''బలేవోడివేలే. అంతా నీ ఇష్టమేనా ఏంటి? ఎల్లుండెళ్తేనె మర్నాడు తీసుకొచ్చేందుకన్నా బాగుంది. అట్నుంచి కూడా మంచిరోజు చూసి తీసుకురావాలి గదా! అయినా మీరంతా వుంటారుగా. శాంతమ్మనూ, కోడల్నీ పంపించు. ఈ పూట బియ్యం నీళ్ళల్లో పొయ్యమను. రేపు పిండి గొట్టి సరివిడి చేత్తారు.''

''సరే ఏదోవకట సత్తార్లే, నేను బోతా.'' నర్సిం వెళ్ళిపోయాక తలుపులేసి వచ్చింది.

''కూడు సరిగా తిన్నావా లేదా? నీ యివ్వారాలెక్కువైనై. రేపు నువు సత్తె ఎక్కడికెళ్తార్రో! గాని ఈళ్ళంతా''

''బాగానే వుందిలే నువు జెప్పేది. మన కోడీ, కుంపటి లేకపోతె తెల్లారదా? ఏదీ ఆగదు. ఏట్టా జరిగే యట్టాగే జరుగుద్ది ఇంటి బాజీతంలా అత్తయ్యా, మామయ్యా చూసుకుంటుంటే - మీ అన్నయ్య, వదినా... సందడిగా పిల్లలూ, పనోళ్ళూ, పాలేళ్ళూ గొడ్లూ, గోదాతో ఎట్టా వుండేదియిల్లు ఇప్పుడె వుందీ... ఇంత ఇంటికీ కొరిందయ్యాల్లా, నువ్వూ, నేనూ - కూలి కెళ్తే గుక్కెడు గెంజీ లేకుంటే లేదు. అయినా కాలవాగి పోతుందా?''

# సంకెళ్ళు

"ఏం కూలో! ఏదో ఇవాళింట్లున్నాం. ఈ ఓపిక్కూడా లేకపోతే ఏమైపోవాలో! అప్పయ్యోళ్ళు పూలొదిలెళ్ళారు. ఒస్తీలో పని చూసుకుని బాగుపడ్డారు. శుబ్బరంగా పిల్లల్ని సదివిచ్చుకుంటున్నారు.

మనం ఇల్లో... ఇల్లో... అని యింటిని కావలించుక్కూకుంటె ఏమైంది?"

"నీ చేతిలో - నా చేతిలో - ఏముందర్నా? మనం కావాలనుకుంటె జరిగినయ్యా యియన్నీ. అప్పుడే ఏమయింది? ఎవరు ముందో! ఎవరు వెనకో! ఇప్పుడనబడించేది కట్టం కాదూ దేవుడెవరికి ముందు సెలవిత్తాడో ఎవరు మిగుల్తారో! ఆ మిగిలినోళ్ళదే బాదంతా. మనకేం తక్కువైందర్నా. గరిసెనిండా వడ్లు, పాకనిండా గొడ్లూ. లేకపోయినా బాదలేదు నీ-మనం మాత్రం పిల్లల్ని చదివించలేదా?" పార్వతమ్మ మాట పూర్తి చేయలేక పోయింది.

"సర్లే ఊరుకో, ఏడిసేం లాభం? కళ్ళు పిల్లడడం తప్ప కలిసొచ్చేదేమీ లేదు."

"ఏడవకేం జేగానయ్యా పగలంతా పని పాటలతో గడిచిపోద్ది. రేత్తిరయ్యేతలికి, తలపు తోసుకొచ్చినట్టు వచ్చి పడతంది ఏడుపు. ఎవళ్ళతో చెప్పకున్నా ఎరిక. ఎదురుగుండా నాలుగు మంచిమాటలంటారు.

ఎనకాల ఎద్దేవా చేత్తారు. మందే మంటకు మరి నాలుగు చితుకులు వేస్సే వాళ్ళేగాని సల్లార్చే వాళ్ళెవళ్ళూ లేరు. అందుకే నాగోడు నాలుగ్గోడల మధ్యనే ఎళ్ళబోసుకోవాలి."

"నాగులూ - నాగులూ -" బయటి నుంచి కేకలు.

"మాయప్పొచ్చింది." అని నాగయ్య తలుపు తీసొచ్చాడు. పార్వతమ్మ అట్లాగే కూర్చుంది.

"అట్టా గూకున్నావేంటే? అన్నాలు దిన్నారా?"

కనకెం మొచ్చాడు, రాజమండ్రి నుంచి. మళ్లీ చీకట్లో ఎలిపోతానంటుంటె ఇటు దీసుకొచ్చా" అంది మంగమ్మ మరదలి పక్కన సతికిలబడుతూ.

అప్పుడే తలెత్తి కనకారావుని చూసింది పార్వతమ్మ.

"రా బాబా! కూసో!" అని మంచం వాల్చింది. మంగమ్మ నాగయ్యకు స్వయానా అక్క. ఆవిడ అల్లుడు కనకారావు. రాజమండ్రి గోదావరి స్టేషను దగ్గర్లోనే చిన్న టీ కొట్టు పెట్టుకుని బాగానే బతుకుతున్నాడు.

"యాపారమెట్టా వుందిరా? పిల్లలు బాగున్నారా?" అనడిగాడు నాగయ్య.

"ఆ...ఏదో! నాలుగేళ్ళ నాటో కెళ్ళనైపోలే. అత్తమ్మకు జొరమొచ్చిందని తెలిసిన కాణ్ణించీ వోపాలెల్ని సూసిరమ్మని ఇంటిదొకటే పోరు. నా పేలొదిలి రావాలంటె కుదరదు అది రావాలంటె పిల్లల పీసు. ఏట్లాగో ఈలు సూసుకొచ్చా." అన్నాడు కనకారావు.

కొబ్బరిచిప్పలో- ఇంత కొబ్బరి నూనె, సున్నపు తేట రంగరించి తెచ్చి అడబడుచుకిచ్చింది, పార్వతమ్మ.

"నవనీతం తెచ్చావా?" అని పరిమోళ్ళు గుచ్చుకొని రక్తం చిమ్మిన కాళ్ళకు నవనీతం రాసుకుంటోంది.

"ఈ బాధలన్నీ మీకెందుకు పిన్నమ్మా! నచ్చిం దగ్గరకొచ్చి ఆయిగా కాలుమీద కాలేసుక్కూకోక." అన్నాడు కనకారావు.

"ఆ రాత మాకు లేదులే బాబూ, ఏదో! ఇట్టా గెల్లిపోతన్నై రోజులు. బతికి నన్నాళ్ళు బతుకుతామా? ఇట్టా జరగనీ."

"అదేటండీ, అల్లాగంటారు. కొడుకూ కోడళ్ళు, కలిపి నెలకెయ్యి రూపాయిలు పైనే సంపాయిత్తన్నారు. ఉన్నదొక్క కూతురు. ఏదో! సుఖంగా కాపురం చేసుకుంటంది. ఏనకాల జంజాటేమీలేదు. ఇంక బాదేటండీ. హాయిగా రాజమండ్రి ఎలిపోదాం రాండి." అన్నాడు కనకారావు.


"సుఖం కాదు నా మొఖమన్నట్టు దాని మొఖాన సుఖపడె గీతలేదు, దాన్ని చూసి సంతోషించే రాత మాకులేదు," నిరాశగా అన్నాడు నాగయ్య.

"ఇప్పుడనుకునేం లాభంరా, ఆయాలెంత జెప్పినా ఇన్నావా? ఈడా జోడా? పెద్ద ఎద్దులాటోడికిచ్చి దాని బతుకు నాశనం చేశావు. ఇంత కుటుంబం అంతకుటుంబం, సంపరదాయకం పింగినాదం అని తెగ మురిసిపోయావు. ఏం సంపరదాయకం? గొంతు కోసే సంపరదాయకం."

"సర్లేవే. అళ్ళిట్టా కాల్చుకుతింటారని నే కలగన్నానా? ఏదో-నలుగురున్న ఇంట్లో అయితే పిల్ల సుఖపడద్దనుకుంటాం గానీ..."

"అదేగదండీ తమాషా" నాగయ్య మాటల మధ్య కల్పించుకున్నాడు కనకారావు.

"మనమేటో అనుకుంటాం గానండీ

MCA-NR-61 TEL

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట)లిమిటెడ్
మదరాసు.17.

డా. పి. వి. కె. రావ్, B.A. సెక్సు స్పెషలిస్ట్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడాచికిత్సగలదు.
రావూస్ క్లినిక్,
టి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

సినీనటి సినీ డైరీ
సినీ నటి శ్రీదేవి అందమైన కార్డు సైజు ఫొటో కావాలంటే, రూపాయిపంపవల. పాత కొత్త నటీనటుల,దర్శకుల, రచయితల, నిర్మాణ సంస్థల అడ్రసులుగల సినీ డైరీ కావాలంటే రూ. 2 లు. ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి.
వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ-2.

యువతీ యువకులు స్త్రీ పురుషులు దేహ పటుత్వానికి,అందానికి,బలానికి, ఆత్మరక్షణకు, సాహసానికి అంబపూడి పుస్తకాలు చదవండి.
సచిత్ర వివరణ
కరాటే జూడో సవాల్
కుంగ్‌ఫూ ఫైటింగ్ బాడీ బిల్డింగ్ 3భాగాలు
సెక్సుబలానికి, ఆనందానికి, తృప్తికి
సెక్సు యోగం
[యోగ వ్యాయామ వివరణ]
21/- రు. మనియార్డరు ద్వారా పంపిన వారికి రిజిష్టరు పోస్టులో పంపబడును. V.P. పద్ధతి లేదు.
జలజప్రచురణలు, విజయవాడ 3

# సంకెళ్లు

మారేజీ అంటే అదో! లాటరీలాటిదండి. కష్టమో, సుఖమో! అదృష్టం మీద ఆధారపడ్డది. మనమేటి సెయ్యగలనండి." అన్నాడు కనకారావు.

"నిజమే బాబా మా నచ్చం మాకు తలవంపులు తెచ్చిపెట్టినా- అడమట్టుకాదు సుఖంగా వున్నాడు. పదుకుదిగ్గ వుజ్జోగ మొచ్చింది. సక్కని పెళ్ళాన్ని సూసుకున్నాడు. కన్నావాళ్ళ కడుపుగ్గెంజి లేకపోతేనేం?" పారతమ్మ మాటలకు కస్సుమంది మంగమ్మ.

"ఆ...ఆడు మీగెంజి పొయ్యనన్నాడా? ఎన్ని ఉత్తరాలొగ్గాడు-లేదు? ఎంతమందితో కబురంపటంలేదూ? నువ్వూ వూళ్ళో సింహాసనం దిగనని బిగించుక్కూసుని అణ్ణంటావే? నీతోనే వుంది."

"నాతో వున్నది నాతోనే పోనీవదినా. నా-అప్పసెల్లెళ్ళందరిలో- నేను పెద్దాన్నయి "-నన్నెంతో - గౌరవంగా సూత్తారు. ఊళ్ళో ఏ పేరంటమయినా ఏం చూసి మన్నిత్తన్నారంటావు? ఇవాళ కొడుకు ఉజ్జోగస్తుడయాడని కులం చెరుపుకోమంటావా?"

"ఆ సంగతి సరే. అది నీ ఇట్టంగాని- మరి పిల్ల సంగతేంటే? దన్నట్టా బలిచ్చేయటమేనా?" దిగులుగా అంది మంగమ్మ.

"ఏటత్తమ్మా-బలీ,గిలీ అంటున్నావ్?" కుతూహలంగా అడిగాడు కనకారావు.

"ఏంటో! సొంత బిడ్డతోపాటు సూశా వాళ్ళని. ఆళ్ళు సూత్తే అట్టా అవస్థలు పడతున్నాడు. ఇది సూత్తే ఇట్టా వుంది. అళమ్మకేం సీమ కుట్టినట్టన్నా లేదు. ఎంతసేపూ- సంపరదాయకమో- సంపరదాయకమో- అని కొట్టుకులాడిపోద్ది. ఉన్నూళ్ళో మెప్పుకోసం కన్నోళ్ళను కాలదన్నుకుంటారా? దాన్నెంత కోత పెడతన్నారో, చిన్నప్పటినుంచీ దాని బుద్ధి తెలిసినోళ్ళవే అమ్మా నాకు బయ్యంగా వుంది, ఎప్పుడు నా పేణాలు పోతయ్యో తెలీదు, పాణవుండగా తీసుకెళ్ళండి. ఇక్కడుండలేను. అది ఉత్తరం రాసిందంటె-" మంగమ్మకు ఏడుపు లగదన్నుకు రావడంతో మాట్లాడలేక పోయింది.

"ఒదినా దాని బాధ నాకు తెలవదా?

## పేరంటము

సొగసైన వాసనల
వెలుగు చూపగ నింతి
చామంతి వెలుగులతో
కొలువు చేసినదని
పచ్చని ఆకుల పసుపు
పచ్చని రేకుల కన్నెపూబంతి
పేరంటము పిలువ
తెలి మంచు తెరలలో
పరువంపు సొగసుతో
కలికి సంక్రాంతి తను
రాయంచ వలె రాగ
రంగుల కొమ్ముల
మువ్వల క్వణక్వణల
మంగళధ్వనులను
నగి సిరివై బసవగ *

—పాలడుగు వెంకటేశ్వరరావు.

కాని ఏం చెయ్యను? ఇప్పుడెళ్ళి దాన్ని తీసుకురావడమంటె ఆళ్ళతో గొడవ పెట్టుకోవాలి. మును పెళ్ళి అడిగితే ఇంట్లో సాగదు పంపించమన్నారు. ఏదో- అల్లుడు గదాని అయ్యా బాబా అని మరోసారి బతిమిలాడితే ఏలెత్తె మళ్ళి రావక్కర్లేదన్నాడు. ఉప్పుడైనా అంతేగా." కళ్ళు తుడుచుకుంటూ అంది పార్వతమ్మ.

"అయితే యాంటే- మనం తాగే గంజే అదీ తాగి బతుకుద్ది. మన బిడ్డ మనకు బరువవుద్దా?"

"బరువు కాదయ్యా పరువుండదనే. పెళ్ళయిన ఆడపిల్ల ఘట్టింట్లో-ఎన్నాళ్ళు పడివుంటది. ఇడిసేసిన ఆడదంటారే గానీ దాని తప్పేమిటో! ఇసారించే దెవడు? ఇయ్యన్ని ఆలోసిచ్చి రోజూ కుళ్ళిపోతానె వున్నాను. ఆ పూర్సించి- ఎప్పుడెవరొచ్చినా ఏ కబురు మోసుకొత్తారోనని గుండెలదిరి సత్తన్నాను."

పార్వతమ్మ మాటలకు మంగమ్మ మండిపోయింది.

"సత్తే సచ్చావులే, నీ పన్నాయి నొక్కులుకేమొచ్చెగాని. ఏ నాగులూ నీ పెళ్ళాం మాటే నీ మాటా? తప్పెవడిదో ఆలోసిచ్చకుండా వళ్ళికిరిచ్చే నోళ్ళకోసం

బిడ్డని నంచుకుంటారా? నీ ఇష్టం. నన్ను తీసికెళ్ళి బతికిచ్చండో అని గోలెట్టి, పోతుంటె లోకులూ కాకులూ అని కిందెంకా పైయ్యెంకా సూసి ఆది కాస్త గుట్టుక్కుమంటె— నా కూతుర్ని పేరంటాల్నైందని- దండేసి దణ్ణం పెడుదురుగాని. 'మా పతివ్రత' అని పదిమందీ మెచ్చుకుంటె మురిసి ముక్కలైపోదురుగాని. మీ సంప్రదాయకం సల్లారిపోను." మెటికలిరుస్తు లేచి నిలబడింది మంగమ్మ.

కనకారావు లేచి "సిన్నమ్మా, సదుంకున్న దానివి కూతుర్లోసమ్మ నీ కొడుకు కులంగాని పెళ్లి చేసుకున్నాడు. మొగుడూ పెళ్లాం ఉజ్జోగాని కెల్లాలి. పిల్లోణ్ణి సూసే దిక్కులేదు. అయమ్మ తరుపోళ్లా రారు. మీరూ ఎల్లరు. మనవడిమీద మణమున్నా సాంప్రదాయకం తెంచేసి నీకు నాగేత్తంది. నీ కూతురుకి మల్ల వచ్చిన పెళ్లే చేశావు. అదో సటకారీ కుటుంబం. ఆ అమ్మాయికి ద్రౌపతిలాగ అయిదుగురు మొగుళ్ళోళ్ళరు అత్తా, మామా, ఆడబడుచులు, మరిదీ అందరూ పెత్తనం సేసినోళ్ళే. కట్టం వొచ్చిందని కడుపునిండా ఏడిసి బిడ్డను కడుపులో పెట్టుకుందుకి లేదు దానికి సంపరదాయకమే అడ్డొచ్చింది. వనువోకం మెప్పులూ, మేరువానాలూ, సుసికసివలోళ్ళ. ఆ మాయ తెర సాంతొత్తిగించి సూడమ్మా లోకం పోకడ తెలిసిపోతాది. నే సెల్తన్నా జరిగిందంతా నవ్వంతో సెప్పేత్తా, అయినా సాడంటె మరాగడు. నీకెల్లి నాకెల్లి సూడకుండా యెకాయెకినెలి పెళ్లిని తీసురాడమే ఖాయం. మీరిట్టాగే సత్తెంతులుగ వుండిపోతారో మీ సంపరదాయకం సంకెళ్ళాడగొట్టుకుని బిడ్డల దగ్గర కొత్తారో మీ ఇష్టం నే సెల్తన్నా" అనేసి వెనక్కు సూడకుండా వెళ్లిపోయాడు కనకారావు. అతనితోనే మంగమ్మ వెళ్లిపోయింది.

ఏమంటావన్నట్టుగా పారతమ్మ ముఖంలోకి చూశాడు నాగయ్య.

శూన్యంలోకి చూపులు గుచ్చి గోడకాను కలాగే కూర్చుండిపోయింది రతమ్మ.


## హార్సిలీహిల్సు పాఠశాల

హార్సిలీహిల్సు (పోస్టు) చిత్తూరుజిల్లా (ఎ. పి.)


ఈ పాఠశాల, కౌన్సిల్ ఫర్ ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషను, న్యూఢిల్లీకి అనుబంధము చేయబడినది. పబ్లిక్ స్కూలు పద్ధతులలో బాల, బాలికలకు ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ స్కూలుగా ఈ పాఠశాల నడుపబడుచున్నది

1980 విద్యాసంవత్సరమునకు I నుండి VI తరగతులకు

కొలది సీట్లు ఖాళీలున్నవి

వివరములకు దయచేసి వ్రాయండి.

ప్రిన్సిపాల్.


Bharat Advt-1179-Tel.